TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 70 | 02, శుక్రవారం,అక్టోబర్, 2026 | వెల: 02 | పేజీలు:04

'సర్'లో భాగంగా
92 లక్షల మందికి నోటీసులు

-65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి

-ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి

-సర్ ప్రక్రియను పాడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ

లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ...మిగతా 2 లో...

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

- బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ



ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ...మిగతా 2 లో...

'9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు'..
కెప్టెన్ స్మిత్‌పై మోదీ ప్రశంసలు

- స్మిత్ అసాధారణమైన ధైర్యాన్ని ప్రదర్శించారని కితాబు
- ఇప్పటికే స్మిత్‌ను 'హీరో'గా అభివర్ణించిన మోదీ
- తీవ్ర విషాదాన్ని ఆపారంటూ నెతన్యాహు సైతం ప్రశంసలు
- ప్రస్తుతం సౌదీలో చికిత్స పొందుతున్న స్మిత్
- ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారుల వెల్లడి


ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకున్న భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్ఛార్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. తీవ్రంగా గాయపడినా సమయస్ఫూర్తి, ధైర్యంతో వ్యవ హరించి 9/11 తరహా విషాదాన్ని అడ్డుకు న్నారని కొనియాడారు. గురువారం ఢిల్లీలో జరిగిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శతాబ్ది వేడుకల్లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు."కెప్టెన్ స్మిత్ అసాధారణమైన సహనం, సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రదర్శిం చారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లు.. ఒక భారతీయుడు 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నాడు" అని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు కూడా స్మిత్‌ను 'హీరో'గా అభివర్ణించిన ప్రధాని.. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ...మిగతా 2 లో...



కరెంట్ బిల్లుతో ట్రాఫిక్ చలాన్ల లింక్ లేదు: సుప్రీంకోర్టు
ఉత్తర్వుల్లో కీలక స్పష్టత

- ట్రాఫిక్ చలాన్లను కరెంట్ బిల్లుతో లింక్ చేయాలని ఆదేశించలేదన్న సుప్రీంకోర్టు
- బకాయిల వసూలుకు పలు కఠిన చర్యలు సూచించిన ధర్మాసనం
- చలాన్లు పెండింగ్‌లో ఉంటే వాహనం అమ్మకం, ఆర్‌సీ రెన్యువల్ బంద్
- అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని స్పష్టం చేసిన కోర్టు

ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన ఈ-చలాన్ల బకాయిలను విద్యుత్ బిల్లులతో అనుసంధానం చేయాలనే వార్తలపై సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చింది. విచారణ సంద ర్భంగా ఈ అంశాన్ని కేవలం నోటి మాటగా ప్రస్తావించామే తప్ప, గురువారం వెల్లడిం చిన తుది ఉత్తర్వుల్లో అలాంటి ఆదేశాలేవీ లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, దేశ వ్యాప్తంగా పేరుకుపోయిన చలాన్ల బకాయిల వసూలుకు అత్యంత కఠిన మైన చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.



మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?: సీఎం రేవంత్‌కు కేటీఆర్
సవాల్...!

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్



తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ...మిగతా 2 లో...

మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు
రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

-స్తంభింపజేసిన టీఎంసీ ఖాతాలపై మమతా వర్గం పిటిషన్ కొట్టివేత

-నాలుగు బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 804 కోట్ల నిధులపై విచారణ

-హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

-పార్టీలో వర్గపోరు తేలేవరకు నిధులపై నిర్ణయం కష్టమన్న ధర్మాసనం

-కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టుకు సూచన



మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు... రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

- స్తంభింపజేసిన టీఎంసీ ఖాతాలపై మమతా వర్గం పిటిషన్ కొట్టివేత
- నాలుగు బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 804 కోట్ల నిధులపై విచారణ
- హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- పార్టీలో వర్గపోరు తేలేవరకు నిధులపై నిర్ణయం కష్టమన్న ధర్మాసనం
- కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టుకు సూచన

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణ మూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది.



తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి..

లేదంటే హైదరాబాద్ తగలబడిపోతుంది: దానం నాగేందర్

- హిమాయత్‌నగర్‌లో 20 వేల ఓట్లు తొలగించారని ఆరోపణ
- బీజేపీతో ఈసీ కుమ్మక్కైందంటూ దానం విమర్శలు
- తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్
- ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక



నగరంలో ఓట్ల తొలగింపు వ్యవహారం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి దానం నాగేందర్ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ తన వైఖరి మార్చుకోకపోతే ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

పంజాబ్ సీఎంపై బీజేపీ సంచలన ఆరోపణలు

- ఆడియో క్లిప్‌లను విడుదల చేసిన బీజేపీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2వార్త దీపిక న్యూస్

పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆయన భార్య గురుప్రీత్ కౌర్‌పై బీజేపీ సంచలన మీడశ్నలు తలెత్తుతున్నాయని బీజేపీ పేర్కొంది. ఈ వ్యవహారం ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ గుర్విందర్ రాఈ ఆరోపణలపై పంజాబ్ ప్రభుత్వం, భగవంత్ మాన్ నుంచి తక్షణ స్పందన వెలువడినట్లు సమాచారం లేదు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసింది.

TGTEL/26/A5513
వార్త దీపిక

‘9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు’..

కెప్టెన్ స్మిత్‌పై మోదీ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బుధవారం బయలుదేరిన ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానంలో కాక్‌పిట్‌లో ఇద్దరు పైలట్ల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్మిత్ మచ్చార్‌పై దాడి చేసి కో-పైలట్ విమానాన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో విమానం ఒక్కసారిగా భారీగా కిందకు దిగొచ్చింది. దాదాపు 17,000 అడుగుల ఎత్తు ఒక్క నిమిషంలోనే కోల్పోయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వివరాలు వెల్లడించాయి. తీవ్రంగా గాయపడిన స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లగలిగారు. అనంతరం దాడికి పాల్పడిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక్‌కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలో 174 మంది ఉన్నారు.ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా స్మిత్ ధైర్యాన్ని ప్రశంసించారు. ఆయన చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విషాదానికి దారితీసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. స్మిత్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు భారత అధికారులు తెలిపారు.

దేవుళ్ల మధ్య చిచ్చు: రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి

తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. “హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?” అని ఆయన ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు, రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మొత్తం తగలబడిపోతుందని వ్యాఖ్యానించారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల సంఘం అధికారులు బీజేపీతో కుమ్మక్కై పనిచేస్తున్నారని దానం నాగేందర్ ఆరోపించారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లోనే సుమారు 20 వేల ఓట్లను ఏకపక్షంగా తొలగించారని పేర్కొన్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు వ్యవస్థీకృతంగా ‘ఓట్ చోరీ’కి పాల్పడుతున్నారని విమర్శించారు. స్థానికంగా ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.తన నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడే బాధ్యత తనపై ఉందని దానం నాగేందర్ తెలిపారు. తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈసీ స్పందించకపోతే నిరసనలు, ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రతీక యూపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

“నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు” అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు.యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. “ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. “1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన ‘ఉక్కు చట్రాన్ని’ (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు” అని మోదీ వివరించారు.1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు... రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

మొదటిపేజీ తరువాయి

స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు రూ. 804 కోట్ల మేర నిధులు ఉన్నట్లు సమాచారం.జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది.ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.

కరెంట్ బిల్లుతో ట్రాఫిక్ చలాన్ల లింక్ లేదు: సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో కీలక స్పష్టత

మొదటిపేజీ తరువాయి

జస్టిస్ జె.బి. పార్థీవాలా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. ఇకపై చలాన్లు పెండింగ్‌లో ఉంటే వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) రెన్యువల్ లేదా డూప్లికేట్ పత్రాల జారీని నిలిపివేయాలి. వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) ధ్రువీకరణ పత్రాలను కూడా జారీ చేయకూడదు. బకాయిలున్న వాహనాలను పరివహన్ పోర్టల్‌లో బ్లాక్‌లిస్ట్ చేయాలని, దీనివల్ల సదరు వాహనాల విక్రయం లేదా యాజమాన్య బదిలీ సాధ్యం కాదని కోర్టు పేర్కొంది.బకాయిలు చెల్లించని వాహనాలను తనిఖీల్లో గుర్తించి, అవసరమైతే వాటిని సీజ్ చేయాలని కూడా కోర్టు ఆదేశించింది. నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారి డ్రైవింగ్ లైసెన్సులను రెన్యువల్ చేయవద్దని, ఇప్పటికే ఉన్న లైసెన్సులను సస్పెండ్ చేయాలని సూచించింది. కేవలం ఈ-చలాన్లు జారీ చేస్తే సరిపోదని, వాటి ద్వారా విధించిన జరిమానాలను సమర్థంగా వసూలు చేయడంపై దృష్టి సారించాలని ధర్మాసనం అభిప్రాయపడింది.దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సుమారు రూ.49,194.05 కోట్ల విలువైన ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు రూ.26,175.05 కోట్లు మాత్రమే వసూలయ్యాయని కోర్టు దృష్టికి వచ్చింది. మోటారు వాహన చట్టం, 1988 నిబంధనల అమలుపై దాదాపు 14 ఏళ్లుగా ఈ కేసు విచారణ జరుగుతోందని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 25వ తేదీకి వాయిదా వేసింది.

మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతమైన నెల రోజుల ప్రస్థానం



-ప్రతిరోజు 17,244 మంది విద్యార్థులకు అల్పాహారం

-హాజరులో 15 శాతం పెరుగుదల

-334 విద్యాసంస్థలకు నెల రోజులుగా నిరంతర సరఫరా

వార్త దీపిక న్యూస్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతంగా నెల రోజులకు పైగా సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం గల షెడ్‌లో ఈ కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేశారు. 2026 ఆగస్టు 24న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కిచెన్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ప్రతిరోజూ 17,244 మంది విద్యార్థులకు వేడి, రుచికరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందజేస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలోని 8 మండలాల్లో ఉన్న 325 ప్రభుత్వ పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు కలిపి మొత్తం 334 విద్యాసంస్థలకు ప్రతిరోజూ అల్పాహారం సరఫరా చేస్తున్నారు.

నెల రోజులుగా నిరంతరాయ సేవలు

కిచెన్ ప్రారంభమైన నాటి నుంచి నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ అల్పాహారాన్ని తయారు చేసి, ప్రత్యేక వాహనాల ద్వారా విద్యాసంస్థలకు సకాలంలో చేరవేస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఆహారాన్ని సిద్ధం చేసి, విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయానికి ముందుగానే అందేలా సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థను నిర్వహిస్తున్నారు. పెద్దఎత్తున అల్పాహారం తయారీ, ప్యాకింగ్, పంపిణీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ కిచెన్ సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారు.

విద్యార్థుల హాజరులో గణనీయమైన పెరుగుదల

స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలు తర్వాత విద్యార్థుల హాజరులో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఉదయాన్నే పోషకాహార అల్పాహారం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరవుతుండగా, సగటు హాజరు దాదాపు 15 శాతం మేర పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా





విద్యార్థుల్లో ఉత్సాహం, తరగతుల పట్ల ఆసక్తి, ఏకాగ్రత కూడా పెరిగినట్లు ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు.8 మండలాల్లో 17,244 మంది విద్యార్థులకు అల్పాహారం

పెద్దపల్లి -4,896,మంథని -1,899,ఓదెల -1,605,శ్రీరాంపూర్ -1,828, కమాన్‌పూర్ -1,231,ముత్తారం -1,231,రామగిరి- 1,872,

సుల్తానాబాద్ -2,682 మొత్తం 17,244 మంది విద్యార్థులు

వైవిధ్యమైన పోషకాహార మెనూ

విద్యార్థులకు వారంలో వివిధ రకాల అల్పాహారాన్ని అందిస్తున్నారు.ఒకటవ రోజు ఇడ్లీ -- సాంబార్, రెండవ రోజు పూరీ -- ఆలూ కుర్మా, మూడవరోజు దోశ -- చట్నీ, నాలుగవ రోజు ఉప్మా -- చట్నీ, ఐదవ రోజు మిల్లెట్ ఇడ్లీ -- సాంబార్, ఆరవ రోజు బోండా -- చట్నీ అందిస్తున్నారు.

విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి తోడ్పాటు

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా (ఎఖవీజఖీ) అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, పోషక స్థితి మెరుగుపడటంతో పాటు, పాఠశాలలో చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోంది.మంథని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతంగా నెల రోజుల ప్రస్థానాన్ని పూర్తి చేసుకొని ప్రతిరోజూ 17,244 మంది విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందిస్తోంది. 334 విద్యాసంస్థలకు నిరంతరంగా సేవలందించడమే కాకుండా, విద్యార్థుల హాజరులో 15 శాతం పెరుగుదలను నమోదు చేయడం ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్యా ప్రగతికి మద్దతుగా కొనసాగుతున్న ఈ సేవలు భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో, నాణ్యతతో నిరంతరాయంగా కొనసాగి మరింత మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కోరుకుంటున్నారు.

మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?: సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్...!

మొదటిపేజీ తరువాయి

సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు.సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

నడుస్తూ అదుపుతప్పి కింద పడిపోయిన యువకుడికి తీవ్ర గాయాలు

-108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తరలింపు



వార్త దీపిక న్యూస్

మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డుపై వైద్య సంతోష్ అనే యువకుడు నడుస్తుండగా బండపై కాలు వేయడంతో అదుపుతప్పి కింద పడి పోవడంతో తలకు తీవ్రమైన గాయాల య్యాయి. స్థానిక మార్కెట్ లోని వారు గమనించి 108కి సమాచారం అందించడంతో హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్,పైలెట్ హబీబ్ సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ సంతోష్ ను ప్రాథమిక చికిత్స చేస్తూ మంథనిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం తలకు తీవ్రమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కొరకు గోదావరిఖని ప్రభుత్వం జనరల్ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బందిని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అభినందించారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ

జహీరాబాద్, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

చిరక్ పల్లి పోలీస్ స్టేషన్ లో మల్లేపల్లి మల్లికార్జున్ ఉద్యోగ పదవీ విరమణ పొందినారు 33 సంవత్సరాలు నీతి నిజాయితీతో అంకిత భావంతో పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా చేరి హెడ్ కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ నా జీవితంలో అత్యంత భావోద్వేగమైన రోజుగా ఎన్నో సంవత్సరాల క్రితం ఒక సాధారణ కానిస్టేబుల్గా ఖాకీ యూనిఫామ్ వేసుకుని నేను మొదలుపెట్టిన నా ప్రయాణం, హెడ్ కానిస్టేబుల్గా విజయవంతంగా ముగింపునకు చేరుకుంది. ఇన్నాళ్లు ఈ శాఖలో నేను నిర్వర్తించిన సేవలకు పరిపూర్ణత లభించి, తలపు నిండా మధుర జ్ఞాపకాలతో వీడ్కోలు పలుకుతున్నానని పేర్కొన్నారు. ఒక పోలీస్గా పనిచేయడం అంటే కేవలం ఉద్యోగం చేయడం కాదని, అది ఒక బాధ్యత, సమాజం పట్ల ఒక అంకితభావం. పగలు, రాత్రి, పండుగలు, కుటుంబానికి దూరంగా తుఫానులైనా, ఎండలైనా ప్రజల రక్షణే ధ్యేయంగా గడిపిన ఈ సుదీర్ఘ ప్రయాణంలో నాకు అడుగడుగునా మార్గదర్శనం చేసిన నా ఉన్నతాధికారులకు, నాకు సహకరించిన నా తోటి సిబ్బంకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ సిఐ, చిరక్ పల్లి ఎస్సై వినయ్ కుమార్, జహీరాబాద్ రురల్ ఎస్ఐ. రాజేందర్ రెడ్డి, కోహిర్ ఎస్ఐ. నరేష్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది మల్లికార్జున్ వారి కుటుంబ సభ్యులు వివిధ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.





కిక్ బాక్సింగ్ విజేతల బహుమతులు

మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి





సంగారెడ్డి, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్లో 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్షిప్కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న మెడల్స్, బహుమతులను గురువారం నిర్వాహకులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్షిప్ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండి. సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.11 వేల కోట్లు స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి

తాండూర్, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

పెండింగ్ లో ఉన్న ఫీజులు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన స్టూడెంట్ మార్చుకు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ ఎన్. గణేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 11వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల పెండింగ్లో ఉండటంతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన ఉధృతం చేసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి మారుతి రాజ్, ఉపాధ్యక్షులు కార్తీక్, వెంకటేష్, జైన్ సెక్రటరీలు కాసిఫ్, వినోద్ లు, ఎస్ ఎఫ్ టి కన్వీనర్ శివ, కోకన్వీనర్ సాయి, ఎస్ ఎఫ్ సి కన్వీనర్ మారుతి, శ్రీనాథ్, సోషల్ మీడియా కన్వీనర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరు కావాలని జగ్గారెడ్డికి ఆహ్వానం

సంగారెడ్డి, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

గ్రామ పాలన అధికారులుగా నియామకం జరిగి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా పట్టణంలో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభ కు హాజరుకావాలని జిపివోల సంఘం నాయకులు జగ్గారెడ్డిని అహ్వానించారు. గురువారం ఐబీ గెస్ట్ హౌస్ లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వం లో విఆర్వో వ్యవస్థ ను చిన్నా భిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డికి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిపివోల కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపివోల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి , సుజాత లు , నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు



శిశు గృహ; జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రాల సందర్శన

సంగారెడ్డి, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర, ఆదేశాల ప్రకారం,వ శిశు గృహ; జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సందర్శించారు. శిశు గృహ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణను తోడ్పడాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. అదేవిదంగా వారికి బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అని అధికారులను హెచ్చరించారు. ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను కూడా సంప్రదించాలని కోరారు.



పరిశుభ్రత పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలి

క్లీన్ అండ్ గ్రీన్ లో భాగస్వాములమౌదాం

సేవ చేదాం... పర్యావరణాన్ని రక్షించుకుందాం..!

చెత్త చెదారం తీసేదాం.. పరిశుభ్రత పాటిదాం..!

సంగారెడ్డి, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

పరిశుభ్రత పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమాజంలో సేవ చేయడానికి ముందుకు రావాలని, క్లీన్ అండ్ గ్రీన్ లో భాగస్వామౌదామని స్వచంద సంస్థ, పతాంజలి సభ్యులు సేవలో పాల్గొని చెత్త చెదారం తొలగించారు. చెత్త చెదారం తీసేదాం... పర్యావరణ పరిరక్షణ కాపాడు కుందామని పేర్కొన్నారు. స్వచ్ఛ్ హీ సేవ 2026 కార్యక్రమం గురువారం కలెక్టరేట్ పార్క్, పతాంజలి యోగాస్థల్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సంయుక్తంగా పార్క్ మొత్తం చెత్తసంతా తీసివేయబడినది





ఘనంగా ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి, అక్టోబర్ 1, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ దర్గాను దర్శించుకున్నారు. 2న ఇర్ఫాని దర్గా పీఠాధి ఉమర్ బీన్ అహ్మద్ తెలిపారు. గంధం ఊరేగింపు, అఖిల భారత కవి సమ్మేళనంలో ప్రపంచ ప్రఖ్యాత కవులు పాల్గొంటారని పేర్కొన్నారు. 2న దీపారాధన, ఖవ్వాలి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భక్తులు వివిధ ప్రాంతాలు ఇతర జిల్లాల రాష్ట్రల నుండి పాల్గొంటారని తెలిపారు.





పాపం గోవిందమ్మకు ఆ గోవిందుడే దిక్కు

వార్త దీపిక అక్టోబర్,01, తాండూర్,

సిరిగిరిపేట నుండి తాండూర్ వయా ఎంపీడీవో కార్యాలయం,మూడు నెలలుగా మండల కార్యాలయం, అధికారుల చుట్టూ ముక్కోటి ప్రదర్శనలు చేస్తున్న గోవిందమ్మ. సిరిగిరిపేట్ గ్రామ రోజు కూలి రాజు కూతురు 16 ఏళ్ల గోవిందమ్మ నరకయాతన పెన్షన్ కోసం ప్రదక్షిణలు ఇంకెన్నాళ్లు నడవలేని చేతగాని అచ్చేతన స్థితి లొ ఉన్న గోవిందమమ్మను నడిపిస్తున్నది అధికారుల నిర్లక్ష్యమే, పెన్షన్ కోసం పసి వయసులోనే పోరాటం. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో స్థానిక ఎమ్మెల్యే స్పందించి వికలాంగురాలు అయిన తన కూతురు గోవిందమ్మ కు పెన్షన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని తండ్రి రాజు వేడుకుంటున్నారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

15 నెలలుగా శంకుస్థాపనకే పరిమితమైన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

వార్తా దీపిక అక్టోబర్,01, తాండూర్,

యాలాల్ మండలం దౌలాపూర్ గ్రామ సమీపంలో ప్రతిపాదన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం 15 నెలలుగా శంకుస్థాపనకే పరిమితమైందని ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.మంగళవారం మండల బిఆర్ఎస్ నాయకులు దౌలాపూర్ లోని స్కూల్స్ స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకుస్థాపన చేసి 15 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఒక ఇటుక కూడా వేయలేదని ధ్వజమెత్తారు,స్కూల్ స్థలములో ఉన్న లక్షల విలువైన మొరమును కాంగ్రెస్ నాయకులు అక్రమంగా అమ్ముకుంటున్నారు అని ఆరోపణలు చేశారు. "అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు "కాంగ్రెస్ పాలన సాగుతోంది,విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఇంటిగ్రేటెడ్ స్కూలు పనులను తక్షణమే ప్రారంభించాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల మాజీ సర్పంచ్ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప, శరణభూపాల్,సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,లాలు ముదిరాజ్,యువ నాయకులు మహేశ్వర్



రెడ్డి,మెట్ల కృష్ణ,దేవేందర్ గౌడ్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీశైలం,విక్రాంత్ నాయకులు కార్యకర్తలు

బిఆర్ఎస్ కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లో చేరిక

సదాశివపేట, అక్టోబర్ 1, వార్త బిపీక న్యూస్ :

మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి నాయకులు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో నియోజకవర్గ ఇన్‌చార్జి కలబ్గార్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు గోపాల్ , సురేష్ బాబు , కమాల్, రాజు, మహేష్ బాబు, శ్రీనివాస్ తో పాటు తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కలబ్గార్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ వారి భాగస్వామ్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచ స్థాయిలో మెరిసిన జిల్లా ఆణిముత్యం

- ఆర్చరీ క్రీడలో మేటి..యువ క్రీడాకారిణి చికిత

వార్తా దీపిక

వ్యవసాయ రైతు కుటుంబంలో పుట్టి చదువుతోపాటు తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అలుపెరుగని పోరాట పటిమను కనబరిచి నేడు ప్రపంచ క్రీడా చరిత్రలో పేరు చిరస్థాయిగా మార్చుకున్న పెద్దపల్లి జిల్లా ముద్దు బిడ్డగా తానిపర్తి చికిత నిలిచి, మరెందరికో ఆదర్శంగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల మారుమూల గ్రామానికి చెందిన తానిపర్తి చికిత అర్చరీ క్రీడలో విశ్వవిజేతగా నిలిచి భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ దేశాల్లో ఎగురవేసింది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత ఆర్చరీ మహిళల కాంపౌండ్ విభాగంలో ప్రపంచ క్రీడా వేదికలపై అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆసియా క్రీడలు 2026 భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టులో భాగస్వా మ్యమై ఆంధ్రప్రదేశ్ కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ, మహారాష్ట్రకు చెందిన ప్రీతిక ప్రదీప్ తో పాల్గొని చైనా జట్టును ఓడించి భారత్ కు పసిడి పథకాన్ని అందించింది. చికిత వ్యవసాయ కూలీలైన తానిపర్తి శ్రీలత శ్రీనివాస్‌రా వు దంపతుల కుమార్తె, ఆమెకు సోదరుడు అశ్వంత్ కూడా క్రీడా కారుడు కావడం గమనార్హం. కరీంన గర్ ఉమ్మడి జిల్లాలోని నగునూరులో ఎస్‌పీఆర్ పాఠశాలలో పదో తరగతి, పెద్దపల్లి జిల్లా గర్రెపల్లిలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన చికిత ప్రస్తుతం పంజాబ్‌లోని ఎల్‌పీయూ యూనివర్సిటీలో డిగ్రీ చదువుతోంది. చిన్ననాటి నుంచే చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకున్న చికిత అర్చరీ పోటీలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు టీవీలో చూసి ఈ క్రీడపై ఆకర్షితురాలైంది. ఎలాగైనా విలువిద్యను నేర్చుకుని ఉన్నత స్థాయిలో రాణించాలనే పట్టుదలతో కరీంనగర్‌లోని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో అర్చరీ శిక్షణ పొందింది. కఠోర శ్రమ, పట్టుదలతో అర్చరీలో



నైపుణ్యం సాధించిన చికిత రెండు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పతకాలు సాధించింది. ఆసియా కప్ పోటీల్లోనూ పాల్గొని నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతకాన్ని చేజార్చుకుంది. అయితే తన లక్ష్యాన్ని వదలకుండా సాధన కొనసాగించిన చికిత గతేడాది కెనడాలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అండర్-21 కాంపౌండ్ విభాగంలో ప్రత్యర్థులను అధిగమించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసు కుంది. దీంతో ప్రపంచస్థాయిలో భారతదే శానికి గుర్తింపు తీసుకువ చ్చి అందరిచే ప్రశం సలను పొందింది. తమ బిడ్డ ప్రపంచస్థాయిలో రాణించడం పట్ల ఆ తల్లి తండ్రుల సంతోషానికి అవధులు లేవు, గ్రామస్థులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆమె విజయం గ్రామంలోని యువతకు, క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొంటున్నారు.

కార్మికునిగా కౌన్సిలర్

ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు కృషి చేయాలి

తాండూర్, అక్టోబర్ 1, వార్త బిపీక న్యూస్ :

మున్సిపల్ 23 వ వార్డు వాల్మీకి నగర్ కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్ తానే కార్మికుడై నాళాలను శుభ్రం చేయడం జరిగింది. కిరణ్ కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు సమస్యలను మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన సమయానికి స్పందించకపోవడంతో విసుగు చెంది వార్డు సభ్యుల కు సమాధానం చెప్పలేక వార్డులో ఉన్న సమస్యలన్నిటికీ ఒక్కొకటిగా పరిష్కారం చూపాలని వీధి లైట్లు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో తానే పారచేతిన బట్టి డ్రైనేజీ శుభ్రం చేసి నిరసన తెలిపారు. ప్రజలు మా పై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించి మాకు బాధ్యత అప్ప చెప్పడం, సమయానికి వార్డును శుభ్రంగా చేయలేకపోవడం బాధాకరం, పార్టీలకు అతీతంగా అధికారులు, కమిషనర్, చైర్మన్, 23వ వార్డు శుభ్రతకు, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ముగిసిన నైరుతి రుతుపవనాల సీజన్.. 13 శాతం లోటు వర్షపాతం...!

గత దశాబ్దంలో ఇదే అత్యల్ప వర్షపాతం

సాధారణం కంటే 109 మి.మీ. తక్కువగా నమోదు

2001 తర్వాత తక్కువ వర్షపాతం నమోదైన సీజన్లలో నాలుగో స్థానం

ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన వర్షాలు

వార్తా దీపిక

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా ఆశించిన స్థాయిలో వర్షాలను అందించలేకపోయాయి. సాధారణ వర్షపాతంతో పోలిస్తే ఈసారి గణనీయమైన లోటు నమోదైంది.భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం.. నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణంగా 868.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా.. ఈ ఏడాది సుమారు 759.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది.దీంతో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 109 మిల్లీమీటర్ల లోటు ఏర్పడింది. శాతాల పరంగా చూస్తే వర్షపాతం లోటు 12.6 శాతంగా నమోదైంది.

దశాబ్దంలోనే అత్యల్పం

ఈ ఏడాది నమోదైన వర్షపాతం గత దశాబ్ద కాలంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో నమోదైన అత్యల్ప వర్షపాతంగా నిలిచింది. అంతేకాకుండా 2001 తర్వాత తక్కువ వర్షపాతం నమోదైన నైరుతి సీజన్లలో ఇది నాలుగో స్థానంలో ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

ఎల్‌నినో ప్రభావం

ఈ ఏడాది రుతుపవనాలపై ఎల్‌నినో పరిస్థితులు ప్రభావం చూపించాయి. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరిగినప్పుడు ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడతాయి. ఇవి భారత రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం చూపించే వాతావరణ పరిస్థితులతో సంబంధం కలిగి ఉంటాయి.ఈ ఏడాది వర్షపాతం



తగ్గడానికి ఎల్‌నినో ప్రభావం కూడా ప్రధాన కారణాల్లో ఒకటిగా వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

వ్యవసాయంపై ప్రభావం

నైరుతి రుతుపవనాలు దేశ వ్యవసాయ రంగానికి అత్యంత కీలకం. ఖరీఫ్ పంటల సాగు, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత వంటి అంశాలపై రుతుపవనాల వర్షపాతం ప్రభావం ఉంటుంది.అయితే దేశవ్యాప్తంగా వర్షపాతం అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా ఉండదు. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు నమోదైనప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం వల్ల దేశ సగటు వర్షపాతంలో లోటు నమోదైంది.నైరుతి రుతుపవనాల సీజన్ ముగియడంతో ఇప్పుడు ఈశాన్య రుతుపవనాలపై దృష్టి నెలకొంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలకు ఈశాన్య రుతుపవనాలు కీలకం కావడంతో రాబోయే వర్షాలపై రైతులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో బ్యాడ్మింటన్‌లో జిల్లాకు బంగారు పతకం

బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్

అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 1, వార్త బిపీక న్యూస్ :

తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో జరిగిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్ బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్‌ను అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరుస్తూ, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంజీవ్‌ను ప్రోత్సహించారు.

సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను

వార్తా దీపిక.

సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్పోటుజియం బండిసత్యనారాయణ గురువారం రామగిరి మండలం సేంటినరీ కాలనీ లోని జీ.యం కార్యక్రమంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు.రామగుండం-3 ఏరియా జనరల్ గా 93 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 13:00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి లక్ష్యానికి గాను 9.84 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 76 శాతం మట్టిని వెలికితీయడం జరిగిందన్నారు.అదేవిధంగా 3.67 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ

న్నుల లక్ష్యానికి గాను 0.90 లక్షల టన్నులు అనగా 45 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ మాసంలో అధిక వర్షాలు కురిసి నందున ఉత్పత్తిలో కొంత వెనుకపడ్డామని, ఉద్యోగులందరూ బా త్వరలోనే పనులు పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి ఉద్యోగులందరూ కృషి చేయాలన్నారు.అలాగే ఉద్యోగులు చాలా మంది గైర్హాజరు అవుతున్నారని, గైర్హాజరు కాకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఐ ఇ డీజీఎం బి.టి.మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం యండి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984